# ప్రేమతత్వం

: రచన :
జి. గోపాలరావు.

కొలవగట్టున ఎండి శల్యమై చిరిగిపోయిన తుమ్మచెట్టు, అందమైన స్త్రీ తలవిరగ బోసుకున్నట్లు ఎండిపోయిన తుమ్మకొమ్మలు, ఆకాశంలోని శూన్యంలోనికి చొచుకుపోయి ఉన్నాయి. ప్రకాష్ శ్రావ్యమైన రాగాన్ని ఆలాపిస్తున్నాడు.

తుమ్మెదలా ఎగిరివచ్చింది ఉమ. అతడి ప్రక్కనే అతడికి తెలియకుండగా కూర్చుంది. ప్రకాష్ అస్తమించే సూర్యుని ఎఱ్ఱదనాన్ని చూస్తూ ఆనందంగా యింకా ఆలాపన చేస్తూనే వున్నాడు.

"అబ్బా! కవిగారి హృదయం మరో ప్రపంచంలో ఉందిగాంను."

"యీప్రపంచంతో పరిచయమున్న వ్యక్తి ఒక్క ఉమాదేవిగారుమాత్రం! అని నా అభిప్రాయం".

"కవిగారితో మాట్లాడేసమర్థులు యిక్కడ ఎవ్వరూ లేరు!"

"ఉమా! నీలో ఏదో అందరాని పెంకితనం, సిగ్గు ప్రేరేపింపబడుతోంది; అది వయస్సుతోబాటు నీలో పెరిగిపోయింది."

'ఆ!' గొంతుక కొంచెం సన్నగా పణికింది చిరునవ్వు మిళితంగా.

"నీ నవ్వులోని అందానికీ నాలోని అంతర్హితశక్తులు ఒక్కుమ్మడిగా ప్రేరేపించి ప్రజ్వరిల్లిపోతాయి. నీకళ్లలో ఎన్నో మహాశక్తులు రెండు పెద్ద బాహువులు చాపి నాలోని ఏదో వెలలేని ఆనందాన్ని తోడేస్తున్నాయి. నీకంటిరెప్పక్రింద నీడ ఎంత విశాలమైంది! ఆ సువిశాలమైన నీడక్రింద నేను శాశ్వతంగా విశ్రమించటానికి తావు ఏర్పరచు ఉమా! నీ హృదయం పెరిగి ఎన్నో గులాబీలు పూచింది. అవన్నీ గుచ్చి నామెళ్లో దండగా వెయ్యి. నాతియ్యటిమాటలు ఎన్నో గతకాలాల్ని, పాత అనుభూతుల్ని త్రవ్విపోసింది. నీ సౌందర్యం, నా విజ్ఞానానికి తోడై ఉద్దీప్తమైంది."

"కవిగార్కి యింక 'హాల్ట్' చెప్పాం!"

"క్షమించాలి!"

"ఎంతమాట!"

ఉమ ఏదో అంతులేని అభిప్రాయాల్తో తపనపడుతోంది. పయికిమాత్రం ఉత్సాహంగానే మాట్లాడుతోంది. అభిప్రాయాలు పెనవేసుకొని ఆమెను యింకా దూరంచేస్తున్నాయి ప్రకాష్నుండి.

* * *

## ప్రకటన

చిత్రగుప్త చందాదారులు ఆఫీసుకు ఉత్తరాలు వ్రాయునపుడు తమ చందా నంబరు తప్పక తెలుపవలయును. ఆలాగుచేసిన ప్రత్యుత్తరము త్వరలో బడయగలరు. తమ చందా నంబరు తెలుపనపుడు ఆఫీసు ఉద్యోగులకు వృథా శ్రమయు, కాలయాపన జరుగుచుండును.

మేనేజరు,
చిత్రగుప్త ఆఫీసు.

నారాయణరావుకి కూతురు పెండ్లి విషయం ఒక పెద్ద బెంగఅయిపోయింది. తాను ఎంత సర్దుకుపోదామన్నా ఊరిమీది కాకులు యింటినిండా అరుస్తున్నాయి.

కూతురు గదిలోకి పోయాడు. ఉమ ఏదో పుస్తకం దీక్షగా చదువుకుంటోంది. నారాయణరావు ఆగిపోయాడు. ఉమ బుగ్గలలోని నవ్వులు అతనికి భయాన్ని కలిగించాయి. ఆమెకళ్లలోని ఆనందాలు యీర్ష్యను పుట్టించాయి. ఎంతో కోపంతో అడగబోయాడు.

"ఆనందానిక్కి ఒకకారణం ఆడగడందేన్కి"

మళ్లీ ప్రశ్నించుకున్నాడు. నారాయణరావు హృదయంలో ఏదో పురుగు గలభాచేస్తోంది. ఏదో జాడ్యం అంకురిస్తోంది. ఏదో అనుమానం పచారుచేస్తోంది. కళ్లలో నిప్పులు చెలరేగాయి. మళ్లీ తలపుకు వచ్చింది "ఆమె ఆనందానిక్కి కారణం?"

కోపం ఉద్ధృతంలో అడిగివేశాడుకూతుర్ని. తను ప్రకాష్తో తిరగటం ఎంతమాత్రం సహించలేనని చెప్పాడు. ఎన్నడూ తండ్రి యీవిధంగా, యింత కోపంగా మాట్లాడ్డం ఉమ చూడలేదు. గాలితరంగంలా తండ్రి హృదయంలోకి ప్రాకిపోయింది. వెక్కివెక్కి ఏడ్చింది. పిచ్చితండ్రి పిల్ల పశ్చాత్తాపపడిందని ఊహించాడు. "చిట్టితల్లి నాకు వ్యతిరేకం ఎప్పుడూ కోరదు"—ఊహల్తో ఆనందాశ్రువులు రాల్చాడు.

తండ్రి నారాయణరావు హృదయం యిప్పుడు కొంచెం చుక్కానిని వేసుకుంది. జీవితంలో ఎగుడుబాటల విసురుగుండెలు సర్దుకున్నాయి. పెండ్లి విషయంలో శివరామం ప్రతినిత్యం రావలసిన అవశ్యం లేదని చెప్పేశాడు.

ఉమ, తను ఒంటరితనంలో ఎప్పుడూ వూహించే ఆశాసౌధాలు మళ్లీ ఊహించుకుంటోంది. చిన్నప్పటి తన జీవితం ఒక Flast లా తరలిపోయింది. చిన్నప్పుడు ఒకసారి ప్రకాష్, వాళ్ల అమ్మకొట్టి ఏడుస్తూంటే చూసి తనుకూడా ఏడ్చింది. ఎందుకోసం ఏడ్చింది. అప్పట్లో నిజానికి అతడ్ని తను ప్రేమిస్తున్నాననే జిజ్ఞాస ఏవిధంగానైనా తెలుసా. కాని ఏమిటాఅవినాభావసంబంధం! అతడు కూడా తను ఒకరోజు ఊరికి వెళితే ఆరోజున అసలు యివతలకే రాలేదుట. ఆటలు ఆడుకునేలేదట. అప్పట్లో అతడు మాత్రం ప్రేమతత్వాన్ని గ్రహించినవాడా? బళ్ళోకి వెళ్లేటప్పుడు ఎంత హాయిగావుండేది.

త్రోవలో కోమటిసరయ్య కొట్టుమీద కొనుక్కున్న పిప్పరమెంట్లు యిద్దరం పంచుకునేవాళ్ళం.

ప్రకాష్ ముఖంమీద మచ్చ యింకా "పిప్పరమెంట్లు" అన్నప్పుడల్లా ఆ విషయమంతా జ్ఞాపకానికి తీసుకువస్తుంది. ఆరోజున రామం నాచేతులోని పిప్పరమెంట్లు లాక్కున్నాడని, పెద్దవాడని కూడా లెక్కచేయకుండా వాడిమీద తిరగబడ్డాడు. రామం చాలా బలవంతుడు. ప్రకాష్ తలపగిలేటట్లు ముఖంమీద కొట్టి పారిపోయాడు. కాని ప్రకాష్ మొత్తానికి పిప్పరమెంట్లు రెండూ లాక్కుని తనకిచ్చాడు. పిచ్చివాడు, దెబ్బనయమైనా కూడా పిప్పరమెంట్లు విషయం మర్చిపోలేడు. అప్పటి ప్రకాష్...దుఃఖం పొంగివచ్చింది ఉమకు.

తను, ప్రకాష్ చదువుకునేటప్పుడు ఎన్ని విజ్ఞానవిషయకమైన సంగతులు చెప్పేవాడు. సాయంత్రం "హుండీ"వారితోటలోకి తీసుకెళ్లేవాడు. తోటకెళ్లేదోవలో చాంతాళ్ల మ్మెగుడిసెలు మమ్మల్ని చూసి అనుకునేవారు—ఏమని—భార్యాభర్తలు—చక్కని జంట అని—అంటే మేము నవ్వుకునేవాళ్ళం—కాని ఒక్కనాడూ యిద్దరం సంశయాస్పదంగా ప్రమాణాలు మాత్రం చేసుకోలేదు. ప్రకాష్‌కి నా నిశ్చలప్రేమమీద ఒట్లు సత్యాలు ఎందుకు. ప్రకాష్ ఏమంటూవుండేవాడు. "ప్రకృతిసిద్ధమైంది—ప్రేమ. నిజంగా అంతే! అదంతా గతకాలంగానే చూడాలా! ప్రకాష్ నిశ్చలప్రేమకు నా సమాధానం యింతేగాంను! తండ్రిని సమన్వయించటం తన తరంకాదు.........

ఉమ యీవిషయంలో ఏమీ తండ్రికి చెప్పలేకపోయింది. తనకన్న తండ్రి చిన్నతనమునుండి, తల్లిలేని దక్షతతీసుకొని ఎంతో అల్లారుముద్దుగా పెంచాడు. తన శ్రేయస్సుకోసం ఎంతో ధనం వెచ్చించి పెద్దచదువు చెప్పించాడు. చిన్నప్పటినుండి తన విషయమంతా తెలుసున్న తండ్రికి తానేమి చెప్పగలదు? సంఘగౌరవాలు తండ్రికి జీవితాదర్శాలు, ఏమిచేస్తుంది. ఆమె కళ్లనీళ్లు పెళ్లినాటి దీపపుకాంతిలో తళతళ మెరిసాయి.

సన్నటి సన్నాయితీస్తు రాగం హృదయంలో పదునుగా వాడిగా, సూటిగా దూసుకుపోతున్నది ఉమకి. అగ్నిగుండంలో ప్రకాష్ తియ్యటికవిత్వం చెపుతున్నట్లు నవ్వుతున్నాడు. తమలపాకులో కూర్చుని ఏదో రహస్యం చెప్పబోతున్నాడు ఉమచెవిలో. మంగళసూత్రపుబొడ్డులో వెఱ్ఱిగా వెకిలిగా చూస్తున్నాడు. ఉమ గట్టిగా ఏడ్చింది. బరువైన మంగళసూత్రపు బరువును మోసుకుంటూ వొంగిపోయి కృంగిపోయింది ఉమ.

అది సంధ్య. దేశం ప్రమాగన్నుగ నిదరోతుంది. జేబురుమనే వింత వాతావరణంలో ఉమ ప్రకాష్‌ని కలుసుకొంది.

"ప్రకాష్" ఉమ ధైర్యంగా పిలచింది.

"ఉమా!" వెచ్చటి కుమపు ఊపేసింది ప్రకాష్‌ని. "పెండ్లి ఆహ్వానమా! జీవితమాధుర్యాన్ని చూపటానికి వచ్చావా! నావెఱ్ఱితన్ని వెక్కిరించటాన్కి వచ్చావా! దేనికోసం."

"ప్రకాష్!!" గట్టిగా ఏడ్చింది ఉమ.

"శుభమైన యీ సమయంలో ఏడ్పు ఏమిటి ఉమా!"

"ప్రకాష్! యింకా నన్ను చంపదలచుకున్నావా?" ఒరిగిపోయింది ఉమ. ప్రకాష్ కదలిపోయాడు. ఉమ చేతులుపట్టుకున్నాడు.

"ఉమా! పిచ్చిదానా ప్రకృతిని వ్యతిరేకించలేని మన యీపరిస్థితికి కారణం—విన్నావా! మన గతకాలపు వింతఘోషలు వినిపిస్తున్న యీ గల గల ప్రవాహంలో చూశావా! విద్యుల్లతలాంటి జీవిత వెలుగుకాంతి చెట్లఆకుల్లో నవ్వుకుంటోంది. సందెచీకట్లో గుడ్డివెన్నెల ఏటితరంగాల్ని మీటుతోంది. ప్రకృతి మందంగా ఆలోచిస్తోంది. ఇదంతా చూస్తున్నావా! ఉమా!" ఉమ ప్రకాష్‌కళ్లలోకి చూసింది.

స్నిగ్ధమైన ఆమె కళ్లలోని బాధావహం మరింత అందాన్నిచ్చింది. ప్రకాష్ ఆవేశాన్ని పొందాడు. ఉమను దగ్గరగా తీసుకున్నాడు. ఉమ మాట్లాడలేకపోయింది. ఇప్పుడు ఉమ ప్రకాష్ హృదయానికి అన్నివిధాలా దగ్గరగా ఉంది. ఎప్పుడో చిన్నప్పుడు చూసింది యింత దగ్గరగా—మళ్లీ యిప్పుడు చూస్తోంది. అతని ముఖంలోకే చూస్తోంది. ప్రకాష్ చేతులు ఉమ నడుముని పెనవేసుకున్నాయి. ఉమ ముఖంలోని ప్రతినవ్వులోని కదలిక ప్రకాష్ కంటిరెప్పలో మెలగుతున్నాయి. ఉమ పూర్తిగా ప్రకాష్‌హృదయంలో అల్లుకుపోయింది.

తగ్గిపోయిన గుడ్డివెల్తుర్లో ఎండిన తుమ్మచెట్టుచుట్టు పూవులతో లతచుట్టుకుపోయి ఊగిసలాడుతోంది. వారిద్దరి కలయికని ప్రకృతిప్రభావంగా చెప్పుకుంది. ప్రక్కనున్న ఏరు పొంగిపోతోంది. చెట్లఆకులు రహస్యంగా, వింతగా నవ్వుకుంటున్నాయి. ఏరు పొంగి పొంగి విషసర్పంలా బుసకొట్తోంది.

విచిత్రజగత్తును సృష్టిస్తూ ఆకళామూర్తులు ఎంతో వింత అనుభూతుల్ని అనుభవిస్తున్నారు. గాలి వింతగా విసురుతోంది. ఏరు పెద్దగా పొంగి చెట్లను, పుట్లను దూసుకుంటూ వచ్చేస్తోంది.

వినూత్నమైన ఆకళామూర్తులు వారిప్రకృతితోబాటు ఆ ఏటితరంగాలలో ఐక్యమయ్యారు.

